# కలిసికట్టుగా బీఆర్‌ఎస్‌ను గెలిపిద్దాం

- ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలి
- కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలి
- తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- బీఆర్‌ఎస్‌కు పలు సంఘాల సంపూర్ణ మద్దతు


అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్, మాజీ ఎమ్మెల్యే దోనేపూడి రమేశ్‌బాబు, నాయకులు

కరీమాబాద్, నవంబర్ 17: నియోజకవర్గ ప్రజలంతా ఒక్కతాటిపై ఉండి.. తూర్పును అన్ని విధాలా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతుగా మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపిద్దామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. ఉర్సులో శుక్రవారం 40వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లోని నాయకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలని కార్యకర్తలను కోరారు. మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేలా కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దోనేపూడి రమేశ్‌బాబు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఈగ మల్లేశం, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోలా నటరాజ్, కార్పొరేటర్ రవి, మాజీ కార్పొరేటర్లు పల్లం రవి, మరుపల్ల భాగ్యలక్ష్మి, నాయకులు యేర కోటేశ్వర్, వొగిలిశెట్టి అనిల్‌కుమార్, ఆరెల్లి రవి, వనం కుమార్, కోరె కృష్ణ, ఎలగొండ రవి, వంగరి సురేశ్ పాల్గొన్నారు. అలాగే, 40వ డివిజన్‌లో నన్నపునేని శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు విజయ్, నాయకులు అనిల్‌కుమార్, యేర కోటేశ్వర్, ఆరెల్లి రవి, వనం కుమార్ పాల్గొన్నారు.


పోచమ్మమైదాన్: మోహన్‌ను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నన్నపునేని

### శ్రీతారకరామ పరపతి సంఘం మద్దతు

శ్రీతారకరామ పరపతి సంఘం బీఆర్‌ఎస్ తూర్పు అభ్యర్థి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు మద్దతు ప్రకటించింది. ఈ మేరకు లక్ష్మీనగర్‌లోని సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సిద్దం రాజు, మాజీ కార్పొరేటర్ పల్లం రవి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, ఇన్‌చార్జి నాగపురి సంజయ్ బాబు, నాయకులు మధుసూదన్, శివమూర్తి, వాసు, రవీందర్ పాల్గొన్నారు.

### పాట సీడీ ఆవిష్కరణ

ఖిలావరంగల్: 'వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎగరాలి గులాబీ జెండా.. గెలవాలి నరేందర్' అనే పాటను బీఆర్‌ఎస్ వరంగల్ 39వ డివిజన్ అధ్యక్షుడు బొరిగం నర్సింగం రూపొందించాడు. ఈ పాట సీడీని శివనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు..

వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మాజీ కౌన్సిలర్ కుమారుడు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ 21వ డివిజన్ అధ్యక్షుడు బింగి మహేశ్‌తోపాటు శ్రీను, ఓంప్రకాశ్, గురునాథ్ తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం శివనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి నన్నపునేని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్పొరేటర్ పుర్ఖాన్, డివిజన్ అధ్యక్షుడు అనిల్, నాయకుడు డీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లోకి రాష్ట్ర కుమ్మరుల సంఘం అధ్యక్షుడు

పోచమ్మమైదాన్: బీజేపీ నాయకుడు, రాష్ట్ర కుమ్మరుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, బీసీ ఐక్య చేతన వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్ బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇటీవల బీజేపీకి రాజీనామా చేసిన ఆయన బీజేపీ విధానాలు నచ్చక, నాయకత్వంపై నమ్మకం లేక బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మట్టెవాడలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో చేరగా, ఆయనకు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు బస్వరాజు శిరీషా శ్రీమాన్, ఆకుతోట తేజస్వీ శిరీష్, నాయకులు తోట హరీశ్, నంబి మురళి, అజీం పాల్గొన్నారు.


రంగశాయిపేటలో ఓటరు స్లిప్పుల పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్

## గడువులోగా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

ఖిలావరంగల్, నవంబర్ 17: ఓటరు స్లిప్పులను నిర్దేశిత గడువులోగా పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం రంగశాయిపేటలో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే, శంభునిపేటలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ర్యాంపులను పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట డీఈ రవికిరణ్, రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు. అనంతరం ప్రావీణ్య కలెక్టరేట్‌లో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట రిటర్నింగ్ అధికారులు షేక్ రిజ్వాన్ బాషా, అశ్వినీ తానాజీ వాకడే, కృష్ణవేణితో కలిసి నోడల్ అధికారులతో ఓటరు స్లిప్పుల పంపిణీ, హోమ్ ఓటింగ్ ప్రణాళిక, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, పోలింగ్ కోసం సెక్టార్ వారీగా రూట్ ప్రణాళిక, ఎన్నికల సిబ్బందికి 2వ, 3వ విడుత శిక్షణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీ ఈ నెల 25లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలోని 791 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉండేలా చూసుకోవాలన్నారు. అత్యవసర సేవలో ఉన్న ఉద్యోగులకు రిటర్నింగ్ కార్యాలయాల వద్ద ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

### 'గుర్తింపు కార్డు చూపిస్తేనే ఓటు వేసేందుకు అనుమతి'

వరంగల్, నవంబర్ 17: ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు కార్డు చూపిస్తేనే ఓటు వేసేందుకు అనుమతిస్తారని తూర్పు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు కార్డుల వివరాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వం జారీ చేసిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఒక ఫొటో గుర్తింపు కార్డు చూపించాలన్నారు. అనంతరం పంపిణీకి సిద్ధంగా ఉన్న ఎన్నికల సామగ్రిని ఆయన పరిశీలించారు. ఆర్‌వోలు చెక్ లిస్ట్‌ను తయారు చేసుకొని సరిచూసుకోవాలని అన్నారు.

# బీఆర్‌ఎస్ నేతల విస్తృత ప్రచారం

- వాడవాడలా గులాబీ నేతల పర్యటన
- గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన
- సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన
- తూర్పులో నన్నపునేని చేసిన అభివృద్ధిపై కరపత్రాల పంపిణీ

కరీమాబాద్: వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరుతూ 41వ డివిజన్‌లో కార్పొరేటర్ పోశాల పద్మ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోశాల పద్మ మాట్లాడుతూ మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పోశాల స్వామి, కలకోట్ల రమేశ్, ఈదుల భిక్షపతి పాల్గొన్నారు. 42వ డివిజన్‌లో పార్టీ డివిజన్ అధ్యక్షుడు కర్ర కుమార్–పద్మ ఆధ్వర్యంలో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పెండోట సోమేశ్, మండల సురేశ్, పాల రంజిత్, అంబటి రమ, పూల శివ పాల్గొన్నారు.

### తెలంగాణలో ఆదర్శ పాలన

వరంగల్‌చౌరస్తా: తెలంగాణ సాధించుకున్న అతి తక్కువ సమయంలోనే ఆదర్శవంతమైన పాలన అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు మరోమారు బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని దీవించాలని బీఆర్‌ఎస్ 27, 36 డివిజన్ల అధ్యక్షులు పోలెపాక యాకయ్య, వేల్పుగొండ యాకయ్య కోరారు. 27వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలతోపాటు 36వ డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షులు వేల్పుగొండ యాకయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు లావణ్య ఆధ్వర్యంలో బూత్ కమిటీ అధ్యక్షులు గడల రమేశ్, రాజారపు అనిల్, పత్తి జంపయ్యతో కలిసి డివిజన్ పరిధిలోని చింతల్, చంద్రవదన కాలనీ, జయశంకర్ కాలనీ, జ్యోతిబసు నగర్, శాంతినగర్, పుప్పాలగుట్ట ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ అద్భుత ప్రగతికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు.

### నరేందర్ గెలుపు కోసం ప్రచారం

ఖిలావరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అండర్ రైల్వేగేటు ప్రాంతంలో బీఆర్‌ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో డివిజన్ అధ్యక్షుడు పగడాల సతీశ్, బీఆర్‌ఎస్వీ నగర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేసి నన్నపునేనిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే, 35వ డివిజన్‌లో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, 37వ డివిజన్‌లో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, శ్రమశక్తి అవార్డు గ్రహీత బిల్లా శ్రీకాంత్, ఉద్యమకారుడు అచ్చ విద్యాసాగర్, బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో తూర్పుకోటలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. 38వ డివిజన్‌లో కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్ ఆధ్వర్యంలో పడమర కోటలో నన్నపునేని నరేందర్ తరపున ప్రచారం చేశారు.


కరీమాబాద్: 41వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పోశాల పద్మ, నాయకులు

### నన్నపునేనిని ఎమ్మెల్యేగా గెలిపించాలి

కాశీబుగ్గ: నిరుపేదల పెన్నిధి సీఎం కేసీఆర్ సారథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ ప్రచారం నిర్వహించారు. 19వ డివిజన్‌లోని కాశీబుగ్గలో ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ సర్కార్ చేసిన అభివృద్ధి పనులు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు, దళితులు, మైనార్టీలు, బీసీలకు ప్రత్యేక పథకాలు అందించినట్లు చెప్పారు. నన్నపునేనిని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యుడు గోరంటల మనోహర్, నాయకుడు వేముల నాగరాజు పాల్గొన్నారు. అలాగే, 20వ డివిజన్‌లో జాగృతి వరంగల్ తూర్పు కన్వీనర్ పెండ్యాల సోను ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ విస్తృత ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి, డివిజన్ అధ్యక్షుడు ఎండీ ఇక్బాల్, కిన్నెర రంజిత్, చిమ్మని గోపి పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు మార్వాడీల మద్దతు

పోచమ్మమైదాన్: ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు పలు మార్వాడీ కుటుంబాలు మద్దతు తెలిపాయి. 22వ డివిజన్‌లోని 16వ బూత్‌లో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మార్వాడీల ఇళ్లకు వెళ్లిన వారికి సాదర స్వాగతం పలికారు. తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌కు తమ మద్దతు ఉంటుందని చెప్పి కార్పొరేటర్ కుమారస్వామి, నాయకులకు స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి మావురపు విజయభాస్కర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, బూత్ ఇన్‌చార్జి తోట రాము, రాధాకృష్ణ పాల్గొన్నారు. 24వ డివిజన్‌లో కార్పొరేటర్ ఆకుతోట తేజస్వీ శిరీష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్, అనిల్‌కుమార్, ముష్కె ప్రమీల, దుబాసి సమ్మక్కతోపాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే నరేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కావటి కవిత, డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశాయిపేటలో విస్తృత ప్రచారం చేశారు. 13వ డివిజన్‌లో కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో పలు ప్రాంతాలు తిరుగుతూ ప్రచారం చేశారు.



వరంగల్‌చౌరస్తా: 36వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు, పోచమ్మమైదాన్: కార్పొరేటర్ కుమారస్వామికి స్వీటు తినిపిస్తున్న మహిళలు